నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 : పేట్ బషీర్ బాద్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు పలు ఫీడర్ల మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జ్ఞానేశ్వర్ ఆదివారం తెలిపారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక పనుల కోసం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కేవీ పైపులైన్ రోడ్‌ఫీడర్ పరిధిలో జీడిమెట్ల ఎస్సీ కాలనీ, జడ్‌ఆర్ ఇన్ఫ్రా అపార్ట్‌మెంట్లు, ఏజడ్ ఇన్ఫ్రా అపార్ట్‌మెంట్లు, ఆర్‌వీ నిర్మాణ్ అపార్ట్‌మెంట్లు, శ్వేత ఆర్యన్ అపార్ట్‌మెంట్లు, ఆర్మస్ బర్గ్ అపార్ట్‌మెంట్లు, సీఎంఆర్ స్కూల్ లైన్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చైతన్య ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బాలకృష్ణ నగర్, శ్రీకృష్ణ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్రావు నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కేపీహెచ్‌బీ కాలనీ :వసంత నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భగత్ సింగ్ నగర్ కాలనీ, సర్దార్ పటేల్ నగర్ కాలనీ, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినంను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సోమవారం యూసుఫ్‌గూడ అంబేద్కర్ కూడలిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు ప్రారంభించనున్నారు.

మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం 132, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరాం నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వంమైనా ప్రజా సంక్షేమం కోసమే కృషి చేయాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేశ్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ .నరసింహ, కోశాధికారి ఎన్.చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేశ్, అజయ్, కుమార్, యాది, రమేశ్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేశ్, సత్తిబాబు, మహేశ్, క్రాంతి, నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్,



కల్యాణ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఆలయ నిర్వాహకులు

మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీశ్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కమనీయం.. కడురమణీయం శ్రీ వేంకటేశ్వర కల్యాణం

132 – జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్ నందు వైభవోపేతంగా నిర్వహించిన వేంకటేశ్వర స్వామి కల్యాణానికి బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి పూజలు చేశారు. బీఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ... స్వామి వారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా ఉండాలన్నారు.

కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్, వెంకట్, పుష్పాల భాస్కర్ పాల్గొన్నారు.

దుండిగల్,ఫిబ్రవరి 16: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం (సర్కిల్), డివిజన్ పరిధి, చిత్తారమ్మ ఆలయం ప్రాంగణంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం రజతోత్సవం, జాతర వేడుకల్లో బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. వేడుకల్లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, వేణు యాదవ్, మూసాఖాన్ పాల్గొన్నారు.

– సూరారం డివిజన్ పరిధి, వైష్ణవి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీగణపతి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటేలో రాణిస్తున్న బుడతడు



శశిధర్, పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

దుండిగల్ : కరాటే పోటీల్లో రాణిస్తున్నాడు ఓ బుడతడు. పోటీ పడిన తొలి ప్రయత్నంలోనే రజతం సాధించి.. ఔరా అనిపిస్తున్నాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతినగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు దండగుల స్వామి కొడుకు శశిధర్ 4వ తరగతి చదువుతున్నాడు. ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరిగిన ద్వితీయ అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ హైపర్ కప్–2025, అండర్ –10 పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. కరాటే శిక్షణ పొందుతున్న మూడు నాలుగు నెలల్లోనే పోటీల్లో పాల్గొన్న శశిధర్ మూడో స్థానంలో నిలవడంతో స్థానికుల నుంచి అభినందనలు వెలువత్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద్, చిన్నారి శశిధర్‌ను అభినందించాడు. భవిష్యత్‌లో మరింత రాణించాలని సూచించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో ఒమిని వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో వైద్యశాల సీఈఓ వారిస్, జీఎం శ్రీనివాస్, పీఆర్వో ఆసిఫ్ ఖాన్, నాయకులు గోనె శ్రీనివాసరావు, సుభాష్ గౌడ్, కంచనపల్లి నాగరాజు, ఆరోగ్య రెడ్డి, అశోక్, సావిత్రి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పార్కులో ఆటోమేటిక్ బీపీ కియోస్క్

నల్లచెరువు పార్కులో ఒమినీ వైద్యశాల ఆధ్వర్యంలో ఆటోమేటిక్ బీపీ కియోస్క్ ను ఎమ్మెల్యే కృష్ణారావు, డాక్టర్ వీఎస్ రామచంద్ర ప్రారంభించారు. పార్కులో ఉదయం రక్తపోటును తనిఖీ చేయడానికి మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, మార్కెటింగ్ మేనేజర్ చంద్రశేఖర్, ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు

హనుమాన్ ఆలయం పునర్నిర్మాణం - విగ్రహ ప్రతిష్ఠ

బాలానగర్, ఫిబ్రవరి 16 : ఫతేనగర్ డివిజన్ పరిధి ప్రభాకర్ రెడ్డి నగర్ లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పున: నిర్మాణం–విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రభాకర్ రెడ్డి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం

నల్లచెరువు పార్క్‌లో ఆటోమెటిక్ బీపీ కియోస్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

రాణా ప్రతాప్ నగర్ అభివృద్ధికి కృషి

అల్లాపూర్, ఫిబ్రవరి16: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రాణా ప్రతాప్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. రాణా ప్రతాప్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మాధవాచారి ఆదివారం నూతన కమిటీని సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... స్థానిక సమస్యలు ఎ తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన

నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న చిన్నారి కళాకారులు

కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కూచిపూడి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీయ వర్మ మండూక శబ్దం, మరకత మణిమయను ప్రదర్శించి మెప్పించగ, లలిత ధనలక్ష్మి గొల్లపల్లి శిష్య బృందం వినాయక కౌతం, బ్రహ్మాంజలి, జతి స్వరం, మూషిక వాహన, శ్రీ శారదాంబ , చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన, లలిత హారతి నృత్య రూపంలో ఐశ్వర్య, నిత్య, తన్మయి, భవ్య, తేజశ్రీ, హిమ వర్షిణి, సంతిత, దీక్షిత, మానస అనన్య ప్రదర్శన తీరు ఆకట్టుకున్నాయి. అన్నమాచార్యా గవర్నమెంట్ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీ లెక్చరర్ కాంతారావు విచ్చేసి కళాకారులను అభినందించారు.

సందడిగా యూత్ ఫెస్టివల్

కార్యక్రమానికి విచ్చేసిన ఎం. బలలత (సివిల్స్ ర్యాంకర్, మోటివేషనల్ స్పీకర్), పద్మశ్రీ కిన్నెర మొగులయ్య, డాక్టర్ ముత్తు (డిప్యూటీ చీఫ్ వార్డెన్), శ్రీజ, కిరణ్‌కుమార్ (జాతీయ అధ్యక్షుడు, అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం)

కొండాపూర్, ఫిబ్రవరి 16 : యూత్ ఫర్ ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ సొసైటీ (YISS) ఆధ్వర్యంలో శనివారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో యూత్ ఫెస్టివల్ నిర్వహించారు. "సే నో టు డ్రగ్స్" థీమ్ తో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నివారణ పై యువతలో అవగాహన పెంచేందుకు, ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు పోటీలని నిర్వహించారు. డ్యాన్స్, సింగింగ్, మిస్టర్ అండ్ మిస్ యూఓహెచ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం. బలలత (సివిల్స్ ర్యాంకర్, మోటివేషనల్ స్పీకర్)తో పాటు పద్మశ్రీ కిన్నెర మొగులయ్య, డాక్టర్ ముత్తు (డిప్యూటీ చీఫ్ వార్డెన్), శ్రీజ, జీ. కిరణ్‌కుమార్ (జాతీయ అధ్యక్షుడు, అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం) హాజరై వాని సందేశాలు అందించారు.

కాలనీవాసులకు అండగా ఉంటా

బాలానగర్, ఫిబ్రవరి 16 : భరత్ నగర్ కాలనీ వాసుల సంక్షేమానికి కృషి చేస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం కాలనీలో నెలకొన్న ఓయో రూమ్స్ తొలగించినందుకు కాలనీవాసులు కార్పొరేటర్‌ను సన్మానించారు. అభివృద్ధికి ఆటంకాలు కలుగకుండా కాలనీవాసులు సహకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కాలనీవాసులకు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. గత నెలలో ఓయో రూమ్స్ స్థానికంగా ఉండటం వలన ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ క్రమంలోనే నిర్వహిస్తున్న వారిని పిలిచి తొలగించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అన్నపూర్ణయ్య, శివ కుమార్, సత్యనారాయణ, పాండురంగారావు, బాలకృష్ణ, కృష్ణయ్య, సుదర్శన్ రెడ్డి, పవన్, సాంబ శివారెడ్డి, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం..

బండ్లగూడ, ఫిబ్రవరి 16: పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వస్తున్న ఓ షిఫ్ట్ కారు అతివేగంతో అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేపడుతున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 30, బజ్జి మిర్చి 23, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యారెట్ 20, కాలీఫ్లవర్ 20, దొండ 28, చిక్కుడు 28, గోరుచిక్కుడు 35, బీట్ రూట్ 20, క్యాప్సికం 35, ఆలుగడ్డ 20, కీరా 18, దోసకాయ 28, సొరకాయ 15, పొట్లకాయ (1) 20, కందగడ్డ 70, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 34, చింతకాయ –, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 43, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 20, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠాని 30, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 200, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

కీసరగుట్ట శ్రీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రావణ్‌కుమార్‌గుప్త

కీసర, ఫిబ్రవరి 16: కీసరగుట్టలోని శ్రీఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రావణ్ కుమార్‌గుప్త ఎంపికయ్యాడు. ఈ మేరకు కీసరగుట్టలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో నిర్వహించిన సమావేశంలో ఆర్యవైశ్యులందరూ కలిసి కీసరకు చెందిన మాజీ ఉప సర్పంచ్ ఆర్.శ్రావణ్ కుమార్‌గుప్తను బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

జగద్గిరిగుట్ట ఫిబ్రవరి 16 : ఆటోడ్రైవర్ల సంక్షేమానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ నాయకులు విమర్శించారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో ఆదివారం ఆటోడ్రైవర్లు , సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. మీటర్ చార్జీల పెంపు, రూ.12వేల సాయంతో పాటు హామీలు గాలికి వదిలేసారన్నారు. రెండు నెలల క్రితం సమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధమైన ఆటో డ్రైవర్లకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నచ్చజెప్పారని.. హామీల అమలుకు కృషి చేస్తామని అన్నారని అయినా.. ఎలాంటి ఫలితం లేదన్నారు. సమస్య పరిష్కారానికి ఇతర కార్మిక సంఘాలతో కలిసి పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ, సంఘం ప్రతినిధులు ఉమా మహేశ్, శ్రీనివాస్, హరినాథ్‌కుమార్, విజయ్, చందు, పూర్ణ పాల్గొన్నారు.



గాంధీనగర్ సమావేశంలో ఏఐటీసీ నాయకులు, ఆటోడ్రైవర్లు



కమిటీ సభ్యులతో కె. శ్రీనివాస్ రెడ్డి , నరసింహారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 16 : సంక్షేమ సంఘాల ప్రతినిధులు బస్తీ అభివృద్ధికి పాటుపడాలని నిజాంపేట పుర ప్రముఖులు కొలను శ్రీనివాసరెడ్డి, లీడర్ నరసింహారెడ్డి, ఏనుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, 191 ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం పదవీ ప్రమాణం స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించడంతో పాటు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డిపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప, జనరల్ సెక్రటరీలు దేవరాజ్, ఉదయ్, ప్రచార కార్యదర్శి కోటేశ్, ప్రవీణ్ చారి, కోశాధికారి మోహన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో 18న జాతర కో-ఆర్డినేషన్ సమావేశం

కీసర, ఫిబ్రవరి 16: కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 18న జాతర కో – ఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ తెలిపారు. 18న మంగళవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి విచ్చేస్తున్నారన్నారు. ఈనెల 24 నుంచి వచ్చే నెల మార్చి 1 వరకు నిర్వహించే జాతర వేడుకలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందకు ఆలయ కమిటీ ధర్మకర్తలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై ఈ సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

మేడ్చల్‌లో భగవద్గీతపై ప్రచారం

మేడ్చల్, ఫిబ్రవరి 16:మాఘ మాసం కృష్ణపక్ష చతుర్దశి నాడు మహా శివరాత్రిగా నిర్ణయించారని ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హైదరబాద్ కమిటీ అధ్యక్షుడు గిరి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఆదివారం గ్రామంలో భగవద్గీతపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తు గా గర్భగుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారన్నారని తెలియజేశారు. అలాగే మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తుంది అని, సాకార భగవంతుడు కి గర్భగుడి ఉంటుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూజ్ఞాన వేదిక సభ్యులు నర్సింహచారి, జనార్దన్‌రావు, ఎస్.కుమార్, పాపిరెడ్డి, పవన్, పద్మ, ప్రియ, నాగమణి, చంద్రకళ, మహేశ్, మంజుల, లక్ష్మి, అంజి పాల్గొన్నారు.

గిరిజన హాస్టళ్లలో వసతులు కరువు..

తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్

బండ్లగూడ, ఫిబ్రవరి 16 : తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హాస్టళ్లను ప్రభు త్వం గాలికి వదిలేసిందని తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు నాణ్యమైన భోజనం అందడం లేదని వివరించారు, వసతులు కూడా అంతంత మాత్రంగానే ఉ న్నట్లు వివరించా రు. అనంతరం లక్ష్మీనివాస్ మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్ట ల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పోవడంతో త్రీవ అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. తద్వారా విద్యార్థు లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్య లు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి.. విద్యాబుద్ధులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ నాయకులు రఘు ముదిరాజ్ సుధాకర్, సం పత్, తదితరులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్

సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోండి

దుండిగల్, ఫిబ్రవరి 16 : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో మొదటిసారి పాల్గొనని వారు ఈనెల 16 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న రెండో దఫా సర్వేలో పాల్గొనాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలోని పౌరసేవ కేంద్రంలో స్వీప్ సర్వే సెంటర్‌ను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు నమోదు చేసుకోని వారికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మున్సిపల్ ఆఫీస్‌లో ప్రజాపాలన కేంద్రంలో వివరాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్, టోల్ ఫ్రీ నంబర్లు , , తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్‌కు గాని వివరాలు తెలియజేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 28 వరకు ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వే వివరాలు సిబ్బంది స్వీకరిస్తారన్నారు.

2000 మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సమగ్ర కుటుంబ సర్వే కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE SIDDIPET DISTRICT, TELANGANA STATE
O.S No. 42 of 2024

Between:-
T.E.Mathai ....Plaintiff
AND
Kanchuganti Shankaraiah 12 Others ...Defendants

NOTICE

To, Sri. Kakarla Ramesh (Defendant No.8) S/o.Kakarla Subba Rao, R/o.G-1, Mayuris Aiswrya Estate, Plot No.59 & 60, Phase-2, K.N.Reddy Colony, Nizampet Village, Nizampet, Ranga Reddy District - 500090.

Please take notice that the above named plaintiff has filed the above suit for declaration of title, recovery of possession and cancellation of documents with a consequential relief of injunction against you and other defendants for not to change the nature of property nor alienate the same to third parties pending disposal of the suit. The case is coming for your appearance on 14.03.2025 at 10:30am. You are hereby called upon to be present either personally or through your advocate on the said date before the Hon'ble Court mentioned above failing which the matter will be decided in your absence. Hence this notice.

(By the order of the Hon'ble Court.)
M/S. ANOOP KUMAR VEDATI & ASSOCIATES advocates
H.No. 7-1-67/1, 6th Floor, Flat No. 601, Legend Solitaire Apartments, D.K. Road, Ameerpet, Hyderabad-16.
Cell: 9948096279